# వర్షాకాలం వచ్చింది జాగ్రత్త

జగన్నాధరావు ఆరోజు ఆఫీసులో ఓ ఫ్లాష్ న్యూస్ చెప్పాడు.

"నేను స్కూటర్ కొన్నానోచ్...." అన్నాడు లంచ్ టైమ్‌లో.

"అంటే రేపట్నుండి ఆఫీసుకి స్కూటర్‌మీద వస్తావా?...." అడిగాడు ఒక కొల్లీగ్.

"స్కూటర్ కొన్నది ఇంట్లో పెట్టుకోడానికా?...."

"ఏం?.... మాకు మాత్రం మోటర్ సైకిళ్లూ, స్కూటర్లూ లేవూ? మేం మాత్రం ఇంట్లో పెట్టుకోడం లేదా?" మొహం చిట్లిస్తూ అన్నాడు మరో కొల్లీగ్.

"మీరు స్కూటర్లు ఇంటి దగ్గర పెట్టుకుంటున్నారా?.... ఎందుకూ అశ్చర్యంగా అడిగాడు జగన్నాధరావు వాళ్ళని.

"ఎందుకేమిటి?.... వర్షకాలం కదా?.... అందుకే స్కూటర్లని ఇంటి దగ్గర పెట్టి బస్సులో వస్తున్నాం.... సిటీ బస్సయితే వర్షాకాలం సేఫ్ కదా?...."

"వర్షంలో తడుస్తామని అనుకుంటే రెయిన్ కోటు కొనుక్కుని అది వేస్కుని రావచ్చు కదా?"

అతనేసిన జోకుకి అక్కడున్న వాళ్ళందరూ ఘొల్లున నవ్వారు.

"అయితే వర్షం వస్తే తడుస్తామని భయపడి మేమంతా స్కూటర్లు తేవడం లేదని అనుకుంటున్నావా నాయనా?" అన్నాడు మేనేజర్.


"మరి?"

"ఎందుకూ?.... రేపు ఆఫీసుకు స్కూటర్ మీద వస్తావుగా.... నువ్వే చూద్దువుగాని...." అన్నాడు మేనేజర్.

"ఎందుకు రామా?.... దర్జాగా వస్తాను. నాకు డ్రైవింగ్ బాగానే
వచ్చు" అన్నాడు జగన్నాధరావు.

మర్నాడు ఉదయం జగన్నాధరావు ఆఫీసుకి తన సరికొత్త
స్కూటర్ మీద ఝం అంటూ బయలుదేరాడు.

కాస్త దూరం వెళ్ళాక స్కూటర్, హఠాత్తుగా పైకి జంప్ చేసిం
జగన్నాధరావు ఎగిరి రోడ్డుమీదపడ్డాడు.పాపం అతనికి మోకాళ్ళు కొట్టుకు
పోయాయి. రోడ్డుమీద మెల్లగా పాక్కుంటూ స్కూటర్ దగ్గరి
వచ్చాడు.




అలా ధబేల్ మని పడడంలో కొత్త స్కూటర్ ఓ పక్క దెబ
తగిలి కాస్త పెయింట్ కూడా పోయింది. కొత్త స్కూటర్ కి మొదట
రోజే సొట్టపడడం జగన్నాధరావుకి మనసు చివుక్కుమంది.

మెల్లగా స్కూటర్ ని లేపి నిలబెట్టాడు.

అలా హఠాత్తుగా స్కూటర్ ఎందుకు పైకెగిరి పడిందో అతని
అర్థం కాలేదు. ఇంజనులో లోపంగానీ కాదు కదా?

ఒకసారి వెనక్కి తిరిగి చూశాడు.... రోడ్డుమీద పెద్ద గొయ్యి ...ంది.

జగన్నాధరావు తృప్తిగా నిట్టూర్చాడు.

'హమ్మయ్య.... కొనుక్కున్న స్కూటర్‌లో ఏమీ లోపంలేదు... ...ా డ్రైవింగ్‌లోనూ లోపం లేదు....' అనుకున్నాడు.

స్కూటరెక్కి మళ్ళీ స్టార్ట్ చేశాడు.

కాస్త దూరం పోయాక స్కూటర్ మామూలుగా నడవక చెంగు ...ెంగున గెంతుతూ పోసాగింది.

జగన్నాధరావు చాలా కంగారు పడిపోయాడు. తను పెళ్తుంది... ...స్కూటర్‌మీదో లేక గుర్రంమీదో అర్థంకాలేదు అతనికి.

ఏ గంధర్వుడో శాపవశాన స్కూటర్‌గా మారిపోయి మళ్ళీ తన ...స్పర్శవల్ల ఇంకేదో శాపం తగిలి గుర్రంగా మారాడేమో! మళ్ళీ ఎవరు ...స్పృశిస్తే గంధర్వుడుగా మార్తాడో!!....

ఓసారి అనుమానంగా స్కూటర్‌వంక చూశాడు. అది స్కూటరే... ...గుర్రంగా ఏమీ మారలేదు.

మరెందుకిలా చెంగు చెంగున గంతులేస్తుంది?

ఈసారి రోడ్డు వంక పరిశీలనగా చూశాడు.

రోడ్డంతా గతుకులు గతుకులుగా, గుంటలు గుంటలుగా ఉంది.

నిన్న బాగానే ఉన్నరోడ్డు ఈ వేళ ఏందుకిలా అయిపోయింది?

జగన్నాధరావు ఆశ్చర్యపోయాడు.

ఇది క్రితంరోజు చూసిన రోడ్డు కాదు.... అది వేరే రోడ్డు, ఇది... వేరే రోడ్డు. తను దారి తప్పి వేరే రోడ్లో వచ్చాడు.

జగన్నాధరావు స్కూటర్ ని వెనక్కి తిప్పాడు. కానీ షాపుల చూస్తుంటే అతనికి చాలా ఆశ్చర్యం కలిగింది. అన్నీ తను రోజూ వచ్చే రూట్లో ఉన్నట్టే ఉన్నాయి.

కొద్దిగా అనుమానం వచ్చి స్కూటరాపి దారినపోయే వ్యక్తి అడిగాడు "ఏవండి.... జిల్ మిల్ మార్గానికి ఏవైపు వెళ్ళాలి?"

"ఇదే జిల్ మిల్ మార్గ్" అన్నాడతను.

"అదేంటి.... ఇది జిల్ మిల్ మార్గా?.... మరి ఇలా ఉందేం?...

"ఎలా ఉంది. బాగానే ఉందిగా?"

"బాగా ఉండడం ఏమిటి.... నిన్నటి వరకూ రోడ్డు కొత్త గీయించుకున్న గుండులా నున్నగా ఉండాలి.... ఈ వేళేంటి ఇలా గ కులూ, గుంటలూ పడిపోయింది.... హ్రే!.... రాత్రికి రాత్రి ఇ రోడ్డంతా ఎవరు తవ్వేశారు?" రోడ్డువంక ఆశ్చర్యంగా చూస్తూ అన్నా జగన్నాధరావు.

"రోడ్డుని తవ్వడం ఏమిటి?.... రాత్రి వర్షం పడిందిగా.... అం కని రోడ్డు ఇలా తయారైంది" పిచ్చోడిని చూసినట్టు చూసి సమాధాన చెప్పి వెళ్ళిపోయాడు అతను.

"హ్రే! వర్షం పడ్తే రోడ్లు ఇలా అయిపోతాయా? బుజ్జిముండ ఎంత సున్నితమైనవో!!...." అనుకుంటూ స్కూటర్ స్టార్ట్ చేసిముందు పరిగెత్తించాడు.

ఛల్ ఛల్ గుర్రం.... ఫక్ ఫక్ శక్ శక్.... చలాకి గుర్రం.. శక్ శక్.... శక్ శక్...." అని జగన్నాధాన్ని చూసి పాడ్తూ ఒక కుర్రా వెక్కిరించాడు.

జగన్నాధరావు సిగ్గుపడ్డాడు.

ఆ రోడ్డు మీద అలా ఒక రెండు మూడు ఫర్లాంగులు వెళ్ళిన త వాత మొన్నటి రోడ్డు వచ్చింది.

హమ్మయ్య అనుకుని నిట్టూర్చాడు జగన్నాథరావు. కాస్త దూరం వెళ్ళిన తరువాత రోడ్డు మధ్యలో నీళ్ళు కనిపించాయ్ అతనికి. పక్కనుండి వెళ్ళకుండా నీళ్ళ మధ్యలో నుంచి వెళ్తే టైర్లు, శుభ్రపడతాయని అనుకుని నీళ్ళమధ్యనుండి స్కూటర్ని పోనిచ్చి మళ్ళీ ఎగిరి ధనేల్‌మని పడ్డాడు జగన్నాథరావు. కారణం.... నీళ్ళ అడుగున కనబడకుండా రోడ్డు మీద గొయ్యి ఉండడమే.

జగన్నాథరావు బట్టలంతా బురద బురద అయ్యాయి. ఈసారి జగన్నాథరావు మోచేతులు డోక్కుపోయాయి.

మూలుగుతూ మూల్గుతూ లేచి స్కూటర్ని ఎత్తి "థూ.... ఇంకెప్పుడూ ఇలా నీళ్ళలోంచి స్కూటర్ని పోనివ్వ కూడదు" అని తిట్టుకుంటూ స్కూటరెక్కి ముందుకు సాగాడు.

కాస్తదూరం వెళ్ళాక అక్కడ రోడ్డు లేదు.... అంతా మైదానంలాగా ఉంది. ఆ మైదానం నిండా బురద, నీళ్ళు!....

"అర్రే ఇక్కడ రోడ్డులాంటిది ఉండాలే! ఆశ్చర్యంగా దారిన పోయే మనిషితో అన్నాడు జగన్నాథరావు.

"రాత్రి ఇటుసైడు చాలా పెద్ద వర్షం కొట్టిందిలే. రోడ్డు మొత్తం కొట్టుకు పోయింది...." చెప్పాడతను.

జగన్నాథరావు స్కూటర్ని వెనక్కి తిప్పి ఇంకో రూట్లో వెళ్ళసాగాడు అ రోడ్డు కూడా ఇందాకటి రోడ్డుకన్నా ఘోరంగా ఉంది. ఇందాకటి రోడ్డు గుర్రంమీద వెళుతున్నట్టు ఉంటె ఇప్పటి రోడ్డుమీద వెళ్తుంటే ఒంటెమీద వెళ్తున్నట్టు ఉంది.

కాస్సేపయ్యాక స్కూటర్ "గడ గడ గడ" శబ్దం చేయసాగింది.

ఏందబ్బా ఇదీ అని అనుకుంటుండగానే పక్కనుండి ఒక టైరు దొర్లుకుంటూ వెళ్ళడం కనిపించింది.

"ఇదేంటి స్కూటర్ టైరులు ఉందే!.... పాపం ఎవరిదో!!...." అనుకున్నాడు జగన్నాధరావు.

అంతలో అనుమానం వచ్చి తన స్కూటర్ వెనకవైపు చూశాడు అక్కడ టైరు లేదు.

అద్గదీ.... అందుకే స్కూటర్ అలా గడగడా శబ్దం చేస్తూ నడుస్తుంది!

కెవ్వున అరిచి స్కూటరాపి పరుగెత్తుకు వెళ్ళి దొర్లుతున్న టైరుని పట్టుకున్నాడు. స్కూటర్‌ని అక్కడే ఉంచి ఆటోలో వెళ్ళి మెకానిక్‌ని తీసొకొచ్చాడు జగన్నాధరావు.

స్కూటర్ బాగయ్యాక మళ్ళీ శక్ శక్ అనుకుంటూ గుర్రంమీద వెళ్తున్నట్టువెళ్ళాడు ఆ గతుకుల రోడ్డుమీంచి వెళుతుంటే స్కూటర్‌మీంచి ఎగిరెగిరి కిందికి పడిపోసాగాడు జగన్నాధరావు.

ఇలా లాభం లేదని ఒక షాపుముందు స్కూటరాపి "మీ దగ్గర తాడుందా?" అని అడిగాడు.

"ఉందిగానీ ఉరేసుకోడానికి పనికిరాదు.... ఇలా నాలుగైదు ఫర్లాంగులు ముందుకు వెళ్తే ఒక షాపొస్తుంది. వాళ్ళదగ్గరుందేమో కనుక్కోండి" అన్నాడు షాపువాడు.

జగన్నాధరావు పళ్ళు కొరికాడు.

"ఉరేసొకోడానికి కాదులే.... ఏదో ఓతాడు ఉందా?" అన్నాడు.

"ఉంది...."

జగన్నాధరావు ఆ తాడు కొనుక్కొని దారినపోయే ఒకతన్ని తన స్కూటర్ మీంచి జారిపోకుండా గట్టిగా కట్టెయ్యమన్నాడు. అతను జ

న్నాధరావుని తాడుతో స్కూటర్ కేసి కట్టేశాడు. జగన్నాధరావు స్కూటర్ స్టార్ట్ చేసి ముందుకి పరుగెత్తించాడు. ఆఫీసుకు వచ్చాక గేటు దగ్గర చౌకీదార్ జగన్నాధరావు కట్లు విప్పాడు. ఆఫీసులో స్టాఫ్‌కి తన అనుభవం చెప్పాడు.

“వర్షాకాలం రోడ్లు అలా కొట్టుకుపోతాయి కాబట్టే మేంస్కూటర్లు తేము. సిటీబస్సులోనే వస్తాం” అన్నారు వాళ్ళు.

ఆ మర్నాటినుంచి జగన్నాధరావు కూడా స్కూటర్‌ని ఇంటి దగ్గరే వదిలేసి బస్సులో ఆఫీసుకి వెళ్లసాగాడు.

వర్షాకాలం అయిపోయిన తరువాత మళ్ళీ కొత్తరోడ్లు వేశారు. జగన్నాధరావు స్కూటర్ తీస్కుని ఆఫీసుకి బయలుదేరాడు.

దార్లో అతనికి రోడ్డంతా తవ్వేసి కనిపించింది.

జగన్నాధరావు స్కూటరాపి “ఇదేంటి రోడ్డంతా ఇలా గుంటలు పడిపోయింది. రాత్రి ఇక్కడ వర్షం పడిందా?” అనిదారినపోయేఆయన్ని అడిగాడు.

“ఊహూ.... ఈ గుంటలు టెలిఫోన్ డిపార్ట్‌మెంట్ వాళ్ళు తవ్వారు.... చెప్పాడతను.

“ఆ....” అంటూ నోరు తెరిచాడు జగన్నాధరావు.

ఏ.పి. ప్రాచ్య గ్రంథాలయం,
ప్రవేశ సంఖ్య 27983
తేది